# అపవాది మరియు సాతాను

## గూర్చి బైబిలు మనకు బోధించుట

## Bible Teaching about
## The Devil and Satan

క్రైస్తవ్యము అనునది, యేసు క్రీస్తు యొక్క జీవితము, పని, ఆయన బోధకు సంబంధించినదై యున్నది. అయితే "అపవాది, సాతాను" అను మాటలను బైబిలు తెలియజేయు భావమును మనము సరిగా అర్థము చేసికొననియెడల, ఆయన సంపూర్ణము చేసిన దానిని స్తుతించలేము అని స్పష్టముగా చెప్పవచ్చును. అపొస్తలుడైన యోహాను ఈ విధముగా చెప్పుచున్నాడు.

"......అపవాది యొక్క క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను" 1 యోహాను 3:8.

యేసు తన పిల్లల నైజమును పంచుకొనినాడని చెప్పుచు "...... మరణముయొక్క బలముగల వానిని అనగా అపవాదిని మరణముద్వారా నశింపజేయుటకును, జీవితకాలమంతయు మరణ భయముచేత దాస్యమునకు లోబడినవారిని విడిపించుటకును" హెబ్రీ 2:14 అని చెప్పినాడు. యేసు తన పరిచర్య కాలములో తన శిష్యులైన అనేక మందికి కొన్ని అసాధారణ శక్తుల ననుగ్రహించి సువార్తను ప్రకటించుటకును, రోగులను స్వస్థపర్చుటకును పంపియున్నాడు. తమ కార్యము విజయవంతమైనందున వారు తిరిగివచ్చి ఆనందించుచుండగా ఆయన -

"ఆయన - సాతాను మెరుపువలె ఆకాశమునుండిపడుట చూచితిని, ఇదిగో పాములను తేళ్ళను త్రొక్కుటకును శత్రుబలమంతటి మీదను మీకు అధికారము అనుగ్రహించియున్నాను, ఏదియు మీకెంత మాత్రమును హానిచేయదు" లూకా 10:18, 19. కాబట్టి ప్రభువైన యేసు క్రీస్తు కార్యముల

ద్వారా అతిశక్తివంతమైన అపవాది సర్వనాశనమగునని ఈ పై వాక్యములు తెలుపుచున్నవి.

## మానవాళి యొక్క విరోధి
## The Enemy of Mankind

"అపవాది మరియు సాతాను" అనుమాటల సరియైన అర్థము తెలిసికొనుట యేసు పరిచర్యను స్తుతించుటకు మాత్రమేగాక, ఈ శక్తి మనపైచూపు ప్రభావము నర్థముచేసికొను నిమిత్తము కూడా అవసరమై యున్నది. అపవాది, మానవాళికి గొప్ప విరోధి అని క్రొత్త నిబంధన యందంతట చిత్రించబడినది. ఉదాహరణకు పేతురు విశ్వాసులకు బోధించుచు "నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగా ఉండుడి; మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా యనివెదకుచు తిరుగుచున్నాడు" 1 పేతురు 5:8 అనిహెచ్చరించుచున్నాడు. పౌలు విశ్వాసులకు యీలాగు చెప్పుచున్నాడు. "మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగకవచమును ధరించుకొనుడి" ఎఫెసి 6:11. మరియు "అపవాది నెదిరించినపుడు వాడు మనయొద్ద నుండి పారిపోవునని" యాకోబు చెప్పుచున్నాడు యాకోబు 4:7. అరణ్యమందు నలుబది దినములు యేసు సాతానువలన శోధింపబడినాడు లూకా 4:2 గనుక అపవాది శక్తి యొక్క పూర్తిబలమును ఆయనెరుగును. గనుక దేవుని సేవకునికి అపవాది, మరియు సాతాను అనుపదములకు బైబిలు భావములను అర్థము చేసికొనుట చాల ముఖ్యమని స్పష్టపడుచున్నది.

## అపవాది ఎవరు? లేక ఏమైయున్నది?
## Who or What is the Devil?

ఈ ప్రశ్నను వినగానే అనేకులు ఒక దుష్టాత్మయని - దేవునిపై

తిరుగుబాటు చేసిన ఒక దూతయని, దేవునికి అవిధేయులుగా నుండుటకై స్త్రీ, పురుషులను తనవైపునకు మళ్ళించుటయే వానిధ్యేయమని తలంచెదరు. క్రిందికి త్రోయబడిన ముఖ్య దూతయని, ముఖ్యదుష్టాత్మయని, దేవునికి విరోధము, మానవనైజమునగు అపవాది అని 20వ శతాబ్దము చాంబర్స్ నిఘంటువు వివరించుచున్నది. అనేక శతాబ్దముల నుండి క్రైస్తవులలో బోధింపబడినది, లక్షలాదిమంది హృదయాలలో అకారణముగా భయమును పుట్టించినట్టి అపవాదిని గూర్చిన ఆలోచన యిదియే. అపవాదిని గూర్చిన భయమునకు తోడుగా అపవాది సేవకులు, అతని దూతలు, దుష్టాత్మలను గూర్చిన భయము చోటుచేసుకొన్నది. మరియు మరణానంతరము నరకమందలి నిత్యాగ్నిని గూర్చిన భయము (అనగా అపవాది తన దూతలతో పరిపాలించు ప్రదేశము) కూడా చోటు చేసుకొన్నవి. అయితే అనేక శతాబ్దములనుండి - రక్షణ యొక్క నిరీక్షణతో కూడిన సంఘు సిద్ధంతములు ప్రకటించుట మూలముగా సంఘముయొక్క శక్తి అధికమైనది.

ఇట్టి ఆలోచనల నన్నిటిని యిపుడు అనేకులు త్రోసిపుచ్చుచున్నారు. అయితే యిట్టి నిరాకరణకు ముఖ్యకారణము నిస్సారమైన మానవాతీతమగు సాతాను శక్తిని అంగీకరించుట మాత్రమేగాని, బైబిలు బోధలను సరిగా అర్థము చేసుకొనకుండుటవలన వచ్చు ఫలమునుబట్టి మాత్రముకాదు. ఇంకనూ కొంతమంది అపవాదిపై విశ్వాసమును కలిగియున్నారు. బైబిలు బోధలద్వారా సాతానునర్థముచేసికొనుట కిదియే ఏకైకమార్గమని వారి భావన. అపవాది, సాతాను అని పిలువబడే ఈ దుష్టరాక్షసీవంటి దురాత్మనుగూర్చి బైబిలు ఏమియు ఎరుగదు గాని మానవ నైజములో స్వాభావ్యమైన పాపము, క్రూరత్వము అనునవే ఈ అపవాది, మరియు సాతానులను వర్ణించుటకై మనము పెట్టుకొనిన పేరులు అని వివరించుటయే ఈచిన్న పుస్తకముయొక్క ముఖ్యోద్దేశ్యమైయున్నది.

## బైబిలు ఏమి చెప్పుచున్నది?

## What does the Bible say?

బైబిలు విద్యార్థులు ఒప్పుకొన గలిగిన కొన్ని సత్యాలున్నవి. అపవాదిని ఈ క్రింది లక్షణములను కలిగియున్నది.

1. ఇది దేవునికి వ్యతిరేకమైనది.
2. ఇది అనేక రూపములలో ప్రత్యక్షమగును, మరియు ఇది చాల బలముగలది.
3. ఇది స్త్రీ పురషులందరికి వ్యక్తిగతముగా హానిగలిగించుటయే గాక, సృష్టియావత్తును నాశనము చేయును.
4. క్రీస్తు మాత్రమే ఈ శక్తిని అధిగమించగలడు.
5. ఈ విజయమునకు క్రీస్తు మరణము చాలా అవసరము.
6. తుదకు ఈ అపవాది సర్వనాశనము కావలసియున్నది.

బైబిలు బోధలను అర్థము చేసికొనుటకై ప్రయత్నించునపుడు "అపవాది, మరియు సాతాను" అను మాటలకు అసలైన అర్థమును తెలిసికినుట చాలా సహాయకారిగా నుండును.

## సాతాను - విరోధి

## Satan - Adversary

పాత నిబంధనయందలి హెబ్రీ పదమునుండి ఆంగ్లభాషలోనికి తర్జుమాచేయబడిన పదము సాతాను. తెలుగు భాషయందు కూడా ఈ పదమును యాధాతథముగ పలుకుచున్నారు. ఈ మాటను సరైన రీతితో తర్జుమా చేయువలెనని "విరోధి" యని అర్థమువచ్చును. ఇది సంభవించిన అనేక సంఘటనలు నిజముగావున్నవి. ఉదాహరణకు "యెహోవా ఎదోమీయుడైన హదదు అను ఒకని సొలొమోనునకు విరోధిగా రేపెను" 1రాజులు 11:4 అని చదివెదము. "యుద్ధమందు వానికి విరోధి యగునేమోయని" 1సమూ 29:4 ఫిలిష్తీయుల సర్దారులు దావీదును యుద్ధమునకు తీసుకొని వెళ్ళలేదని

మరియొకచోట పేర్కొనబడినది. ఈ రెండు సంధర్భములలో "విరోధి" అనుమాటకు హెబ్రీ అసలు పదము "సాతానుఅధి" వున్నది. పాత నిబంధనలో ఈ మాటకు సంబంధించి సాతాను పరలోకము నుండి పారద్రోలబడిన దూతయని, లేక మానవాతీతశక్తియని ఎక్కడ వర్ణించబడలేదు. బైబిలులో దీనికంత ప్రాముఖ్యత నీయలేదు గాని యోబు గ్రంథమందలి యొదటి రెండు అధ్యాయములందుగాక మిగిలిన పాత నిబంధన భాగమందంతటిలో సాతానును గూర్చి మూడుచోట్ల మాత్రమే ఉటంకించబడినది. గాని ఇక ఎక్కడ సాతానును గూర్చి వ్రాయలేదు. మానవునితో దేవుని ఉద్దేశ్యము, అభివృద్ధిని గూర్చి పాత నిబంధన సుమారు 4000 సం॥ల కాలములు వివరించుచున్నదని యెంచినపుడు - ఆదికాలములో క్రిందకు త్రోయబడిన ఒక దూత ఈ సాతానని, ఈ లోకములో అనాది కాలమునుండి గోచరించుచున్న చెడుగు, పాపము అనుమాటికి సాతానుడే; బాధ్యుడని చెప్పుట ఆశ్చర్యకరమైన సంగతి! ఉదాహరణకు ఇశ్రాయేలీయులు తాము చేసిన పాపము నిమిత్తము ఎడతెగక గద్దించబడిరి, మరియు అనేకమారులు వారు శిక్షించబడిరి. పాపముచేయుట వారి బాధ్యతగా కనుపించినది మరియు కీడు దేవునియొద్ద నుండి కలిగినది యెషయా 45:7; ఆమోసు 3:6. కీడునుగూర్చి మరెవ్వరికిని సంబంధములేదు. ఇది చాల ప్రాముఖ్యమైన విషయము, దీనిని గూర్చి రాబోవు పాఠాలలో చర్చించెదము. యోబు గ్రంథమందలి మొదటి అధ్యాయము సాతాను పనిచేయుచున్నదని అనేకమారులు వ్రాయబడి, ఉదాహరణగా నున్నది. అయితే సాతానును గూర్చి ఈ మాటలు ఏమియు చెప్పలేదు. మాటల అర్థమునుబట్టి సాతాను ఒక విరోధిగాని యోబు గ్రంథములో అతనెవరో మనకు తెలియదు. అతడు మానవాతీతుడనిగాని కొన్ని ప్రత్యేకశక్తులతనికున్నవని గానియోచించుటకు తగిన కారణములు కనుపించవు.

ఈ విషయములుకూడా తదుపరి అతి క్షుణముగా చర్చించబడును.

## విరోధి (సాతాను) వలెనున్న దేవుడు

**God as an adversary (satan)**

సాతాను కీడుకు ముఖ్య కారకుడని చూడలేముగనుక ఈ పదము యితరచోట్ల ఉపయోగింపబడిన ఉదాహరణలు చూచుట ఉపయోగకరము మొదటి దినవృత్తాంతముల గ్రంథమందు"సాతాను ఇశ్రాయేలునకు విరోధముగా లేచి ఇశ్రాయేలీయులను లెక్కించుటకు దావీదును ప్రేరేపించినట్టు 1దిన 21:1 మనము చూచెదము. దీనికి సమాంతరమైన లేఖనము మరొకటున్నది. రెండవ సమూయేలు గ్రంథమందు "ఇంకొకమారు యెహోవా కోపము ఇశ్రాయేలీయుల మీద రగులుకొనగా ఆయన దావీదును వారి మీదికి ప్రేరేపణచేసి నీవు పోయి ఇశ్రాయేలువారిని, యూదావారిని లెక్కించుమని అతనికి ఆజ్ఞయిచ్చెను" 2 సమూ 24:1 అని వ్రాయబడినట్లు చూచుచున్నాము. ఇందునుబట్టి దేవుడు తన ప్రజలైన ఇశ్రాయేలీయులకు విరోధి - లేక సాతాను అయినాడు. మరియు వారి హృదయ కాఠిన్యములనుబట్టి "మీకు విరోధి" నని దేవుడు వారికి చెప్పిన యితర సందర్భములు కూడావున్నవి. ప్రభువు దూతయొకటి బిలామునకు విరోధియై నిలచినట్లు పేర్కొనదగిన మరొక సంఘటన యున్నది. ఇశ్రాయేలు శత్రువొకడు బిలామును తన యొద్దకు రప్పించుకొని దైవజనులకు వ్యతిరేకముగా ప్రవచింపుమని కోరినాడు. ఇందుకు దేవుడంగీకరించకపోయినప్పటికివి బిలాము పట్టువదలక బయలుదేరివెళ్ళినాడు. అతడు వెళ్ళినందున దేవునికోపము అతనిపై రగులుకొనినది, దేవునిదూత అతని మార్గములో అతనికి ఎదురుగా విరోధియై (హెబ్రీ భాషలో సాతానుగా) నిలచినది సంఖ్యా 22:22.

## విరోధివలె నున్న పేతురు

**Peter as an adversary**

యేసు "దేవుని కుమారుడు" అని పేతురు ఒప్పుకొనినవెంటనే యేసు తన సంకల్పము నెరవేరబడవలసియున్నదని, దాని సంగతి శిష్యులు యింకనూ

ఎరుగరని వారిని హెచ్చరించినాడు."తాను యెరూషలేమునకు వెళ్ళి పెద్దలచేతను, ప్రధాన యాజకులచేతను, శాస్త్రులచేతను అనేక హింసలు పొంది చంపబడి మూడవదినమున లేచుట అగత్యమని"తన శిష్యులకు యేసు స్పష్టపరచినాడు. అందుకు పేతురు వ్యతిరేకించి"ప్రభువా అది నీకు దూరమగునుగాక, అది నీకేన్నడునూ కలుగదని" ఆయనను గద్దింపసాగినాడు. కాని యేసు"సాతానా, నా వెనుకకుపొమ్ము; నీవు నాకు అభ్యంతర కారణమైయున్నావు; నీవు మనుష్యుల సంగతులనే తలంచుచున్నావు గాని దేవుని సంగతులను తలపకయున్నావు" అని పేతురును నిందించినాడు మత్తయి 16:16-23, ఆ సమయములో పేతురు క్రీస్తునకు విరోధి (సాతాను) గానున్నాడు. పేతురు తనంతట తానే ఒక సాతానుగానున్నాడు అని గ్రహించవలసియున్నది. అనగా పేతురు సాతానును కలిగియుండలేదుగాని పేతురే ఒక సాతానై యున్నట్లు యేసు స్పష్టముగా మాట్లాడుచున్నాడు. ఈ విధముగా యేసు సాతానునుగూర్చి మాట్లాడిన సమయము మరొకటున్నదని గుర్తించుము. "సాతాను మిమ్మును పట్టి గోధుమలవలె జల్లించుటకు కోరుకొనెను" అని యేసు శిష్యులకు చెప్పుచున్నాడు, దీని అర్థమును రాబోవు పాఠాలలో చూచెదము దేవుని వ్యతిరేకించి మానవుని తప్పుదారి పట్టించు ఒక శక్తి వంతమైన జీవికి గల బిరుదు"సాతాను" అని చెప్పుదురు, గాని హెబ్రీభాషలో ఈలాంటి అర్థమిచ్చుమాట లేమియు కనబడుటలేదు.

## అపవాది

## The Devil

ఆదిమ గ్రీకుభాషనుండి ఆంగ్లమునకు తర్జుమా చేయబడినపుడు బైబిలులో అపవాదికి వుత్పత్తి అర్థములున్నవిగాని, డా॥ యంగ్ గారి క్రొత్త నిబంధన వివరణనుబట్టి అపోహలు సృజించేవాడు అని అర్థమిచ్చు అపవాది అని తెలియుచున్నది 1 తిమోతి 3:11 బైబిలులో చాలచోట్ల ఈమాట తర్జుమా

చేయబడలేదు ఉదహారణకు"యేసు- నేను మిమ్ముము పండ్రెండుగురిని ఏర్పరచుకొనలేదా? మీలో ఒకడు సాతాను"యోహాను 6:70 అని వ్రాయబడినది. సాతాను అను మాటగాని అపవాది అనుమాట గాని ఎవరికి సంబంధించినచో, ఏమైయున్నదో తెలియదు. ఇతర భావములద్వారా దీనిని గూర్చి నేర్చుకొనవలసి యున్నది. కొన్ని చోట్ల సాతాను అని పిలువబడిన అపవాదిని గూర్చి క్రొత్త నిబంధనలో చాల తక్కువగానే వ్రాయబడినది, ఈ మాట "విరోధి లేక అపోహలు సృజించేవాడు అను భావములో వ్రాయబడిన మాటయిది"

## అపవాది మొదటినుండి పాపము చేయుచున్నాడు

**The devil sinneth from the beginning**

ఈ శక్తిని గూర్చిన గుణ గణములను గూర్చి ప్రారంభములో కొంత చూచియున్నాము. ఇందుకు సంబంధించిన వాక్యములను ఎత్తి వ్రాసుకొనుట వలన యింకనూ సహాయకారిగా నుండును, యేసు తన పరిచర్యకాలములో యూదుల మత నాయకులతో నిరంతర పోరాటములో యున్నాడు, మరయు కొన్ని సందర్భాలలో వారి అనందర్భ, సందిగ్ధ, అనిశ్చితపరిస్థితిని ఎత్తిచూపినాడు. ఉదహారణకు మీరు మీ తండ్రియగు అపవాది సంబంధులు."మీ తండ్రి దురాశలు నెరవేర్ప గోరుచున్నారు. ఆదినుండి వాడు నరహంతకుడై యుండి సత్యమందు నిలిచిన వాడుకాడు; వానియందు సత్యమేలేదు; వాడు అబద్ధమాడు నప్పుడు తన స్వభావము అనుసరించియే మాటలాడును; వాడు అబద్ధికుడును, అబద్ధమునకు జనకుడునై యున్నాడు" యోహాను 8:44 అని యేసు ప్రకటించి యున్నాడు. అపొ. యోహాను"అపవాది మొదటినుండి పాపముచేయుచున్నాడు పాపము చేయువాడు అపవాదిసంబంధి; అపవాదియొక్క క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను" 1యోహాను 3:18 అని ఉదహారించినాడు. తనపరిచర్య ప్రారంభములో యేసు ఈ దుష్టశక్తి ప్రభావమును

అనుభవించియున్నాడు. "అప్పుడు యేసు అపవాదిచేత శోధింపబడుటకు ఆత్మ వలన అరణ్యమునకు కొనిపోబడెను" మత్తయి 4:1 అని మత్తయి ఉటంకించినాడు ఇదే శక్తిని యేసు "సాతానా" (10వచ) అనిసంబోధించినాడు. ఆయన పరిచర్య చివరికాలములో ఆయనను శత్రువులకు అమ్ముట కొరకు యూదా ద్వారా పనిచేసినది. "వారు భోజనము చేయుచుండగా ఆయనను అప్పగింపవలెనని సీమోను కుమారుడగు ఇస్కరియోతు యూదా హృదయములో అపవాది యింతకుముందు ఆలోచనపుట్టించి యుండెను గనుక" యోహాను 13:2 మరియు ఈ శక్తి ఆ తదుపరి సాతానుగా (27వచ.) పేర్కొనబడినది. అపొ. పౌలు ఈ శక్తి నెదుర్కొనుటను గూర్చి హెచ్చరించినాడు. "మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి" ఎఫెసీ 6:11 దీని శక్తులను యేసు స్వయముగా హెచ్చరించినాడు. "ఇదిగో మీరు శోధింపబడినట్లు అపవాది మీలో కొందరిని చెరలో వేయింపబోవుచున్నాడు" ప్రకటన 2:10; అయినను ఈ శక్తి సంపూర్ణముగా నాశనము చేయబడవలసియున్నది. మరియు యేసు సిలువపై మరణించుటద్వారా ఈ నాశనము సాధ్యమగును; కాబట్టి ఆ పిల్లలు రక్తమాంసములు గలవారైనందున అ ప్రకారమే మరణము యొక్క బలము గలవానిని అనగా అపవాదిని మరణము ద్వారా నశింపచేయుటకును, జీవితకాలమంతయు మరణభయముచేత దాస్యమునకు లోబడినవారిని విడిపించుటకును ఆయనకూడా రక్తమాంసములలో పాలివాడాయెను" హెబ్రీ 2:14,15.

## పాపము యొక్క శక్తి

**The power of sin**

ఈపైన పేర్కొనబడిన లేఖనభాగములు మన సందేహములను తొలగించి, దేవునికిని మానవునికిని గొప్పశత్రువును గుర్తించగలుగునట్లు చేసినది.

మరణముయొక్క బలము ఎవరి కున్నదనిగాని, దేనిని నశింపజేయుటకు యేసు వచ్చెననిగాని అడిగనపుడు ఈ క్రింద వ్రాయబడిన లేఖనముల ద్వారా ఒకేజవాబు లభించును.

"పాపమువలన వచ్చు జీతము మరణము" రోమా 6:23

"పాపము మరణమును అధారము చేసికొని ఏలాగు ఏలెనో" రోమా 5:21

పాపము పరిపక్వమై మరణమును కనును" యాకోబు 1:15

"మరణపు ముల్లు పాపము" 1కొరింథీ 15:56

పాపముయొక్క సరియైన ఫలితము మరణము. ఈ విషయము క్రింద వ్రాయబడిన లేఖనములో మరింత స్పష్టముగా వివరించబడినది.

"ఒక మనిష్యుని ద్వారా పాపమును పాపముద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపముచేసినందున మరణము అందరికీ సంప్రాప్తమాయెను' రోమా 5:12

హేతువు, కార్యముల సంబంధము వంటిది పాప మరణముల సంబంధము. మరణముయొక్క బలముగలవానినే నశింపచేయుటకు యేసు వచ్చి యుండినయెడల, పాపము తీసివేయుటకు, లేక నశింపచేయుటకు ఆయన వచ్చినాడని అర్థము. ఆయన మొదటి రాకడలోని ముఖ్యోద్దేశ మిదియేయని నిస్సందేహముగా చెప్పగలము. ఆయనపరిచర్యలోని సారాంశమును లేఖనములు కొన్ని ఋజువుపరుచుచున్నవి. మరియు ఆ పరిచర్య ఆయన సిలువపై మరణించుట ద్వారా సంపూర్ణమైనట్లు స్పష్టముగా చూపించుచున్నవి.

"....ఆయన యుగముల సమాప్తియందు తన్ను తానే బలిగా అర్పించు కొనుటవలన పాప నివారణ చేయుటకై యొక్కసారే ప్రత్యక్ష పరచబడెను" హెబ్రీ 9:26

"మనము పాపముల విషయమై చనిపోయి, నీతి విషయమై జీవించునట్లు ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను' 1 పేతురు 2:24.

"లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను" 1 కొరింథీ 15:3.

"ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందించ బడుచున్న నిబంధన రక్తము" మత్తయి 8:2,26.

సిలువపై మరణించుటయను ఒక్క కార్యము ద్వారా మరణము యొక్క శక్తిగల సాతానును నాశనముచేసి, పాపమును తొలగించినాడు, ఇది హేతువుగా భావించవలయును. పాపమును తొలగించుట యనగా అపవాదిని నాశనము చేయుట. పాపముయొక్క పుట్టుకను, దాని నైజమును మనము కనుగొనినపుడు అపవాది పుట్టుకను, దాని నైజమును కనుగొనినట్లే.

## పాపమెచటినుండి వచ్చినది?

## Where did sin come from?

విషయములన్నిటిలోను ఇదిచాలా ప్రాముఖ్యమైనది, మరియు ఈ విషయములో బైబిలు బోధ చాలస్పష్టముగా నున్నది. ఈ లోకమున పాపమును ప్రవేశపెట్టుటలో మానవుడు సంపూర్ణబాధ్యత వహించ వలసియున్నది. ఈ విషయములో వేరెవ్వరకీ అవసరముగాని, అవకాశముగాని లేదు. పాపమును మానవుడే ప్రవేశపెట్టినాడు మరియు గతకాలమునిండి దానిని జీవింపజేయుటకు అతడే బాధ్యుడై యున్నాడు. "ఒక మనుష్యుని ద్వారా పాపము ఈలోకమున ప్రవేశించినది రోమా 5:12 ఈ పాపము నుండి తప్పించుకొనలేని ఫలితము మరణముగనుక మరణముకూడా మనుష్యుని ద్వారానే వచ్చెను" 1 కొరింథీ 15:21 అనునది యదార్థము.

మానవుడు పాపముతోనే ఎల్లకాలము జీవించుచున్నాడు గనుక మరణశిక్ష నొందుచున్నాడు; అతడు పెద్ద దుష్టశక్తి ఆదీనుడైనందున కాదు గాని తన ఆలోచనలు కోరికలు పాపమార్గమున పయనింప జేయుచున్నాడు గనుక అతడు మరణించుచున్నాడు. "ప్రతివాడును తన స్వకీయమైన దురాశచేత ఈడ్వబడి

మరులు కొల్పబడినవాడై శోధించబడును. దురాశ గర్భము ధరించి పాపమును కనగా, పాపము పరిపక్వమై మరణమును కనును'' యాకోబు 1:14,15, ఇదే సత్యమును యేసు ప్రకటించినాడు.

"నోటనుండి బయటికి వచ్చునవి హృదయములోనుండి వచ్చును, ఇవే మనుష్యుని అపవిత్ర పరచునని మీరు గ్రహింపరా? దురాలోచనలు, నరహత్యలు, వ్యభిచారములు, వేశ్యాగమనములు, దొంగతనములు, అబద్ధ సాక్ష్యములు దేవదూషణలు, హృదయములోనుండియే వచ్చును. ఇవే మనుష్యుని అపవిత్రపరచును మత్తయి 15:18-20.

దేవుని నియమముల ననుసరించదలచిన వారికి సంపూర్ణ అంగీకారమై యున్నవి. వారికి బాహ్యాచారము లేమియు అవసరము లేదు. అట్టివారి స్వంత మనసు, స్వంత హృదయము వారిని మార్గము తప్పించదు. పౌలు తన స్వకీయానుభవమును గూర్చి చాల శక్తివంతముగా వ్రాసినాడు."ధర్మశాస్త్రము ఆత్మసంబంధమైనదని యెరుగుదుము. అయితే నేను పాపమునకు అమ్మబడి శరీర సంబంధినై యున్నాను. ఏలయనగా నేను చేయునది నేను ఎరుగను, నేను చేయనిశ్చయించునది చేయక ద్వేషించునదియే చేయుచున్నాను. ఇచ్ఛయింపనిది నేనుచేసిన యెడల ధర్మశాస్త్రము శ్రేష్ఠమైనదైనట్లు ఒప్పుకొనుచున్నాను. కావున యికను దానిచేయునది నాయందు నివశించు పాపమేగాని నేనుకాదు. నాయందు అనగా నాశరీరమందు మంచిది ఏదియు నివశింపదని నేనెరుగుదును. మేలైనది చేయవలెనను కోరిక నాకు కలుగుచున్నదిగాని, దానిని చేయుట నాకు కలుగుటలేదు. నేను చేయగోరు మేలుచేయక చేయగోరని కీడు చేయుచున్నాను. నేను కోరనిదానిని చేసినయెడల దానిని చేయునది నాయందు నివసించు పాపమేగాని యికను నేనుకాదు. కాబట్టి మేలుచేయగోరు నాకు కీడుచేయుట కలుగుచున్నదను ఒక నియమము నాకున్నది''రోమా 7:14,21. పౌలు తనకు, దుష్టశక్తియగు సాతానుకు మధ్యనుగాక, తాను పాటించదలచిన దేవుని నియమమునకు, దానిని వ్యతిరేకించెదమను అంతరంగపు శక్తివంతమైన అపేక్షల

మధ్య పుట్టిన యుద్ధమును గూర్చి పౌలు మెలకువగా యున్నాడు. దీనిని ఒక యుద్ధముగా అతడు వర్ణించినాడు. "అంతరంగపురుషుని బట్టి దేవుని ధర్మశాస్త్రము నందు నేను ఆనందించుచున్నాను గాని వేరొక నియమము నా అవయవములలో నాకు కనబడుచున్నది అది నామనస్సునందున్న ధర్మశాస్త్రముతో పోరాడుచూ నా అవయవములలో నున్న పాప నియమమునకు నన్ను చెరపట్టి లోబరచుకొనుచున్నది" రోమా 7:22,23.

"ఇపుడు దేవునికిని మానవునికిని విరోధముగా ఒకశక్తి పనిచేయుచున్నది, ఆశక్తి మరొక మానవునితో కలిసి పనిచేయుచున్నది, దానిని యితరుల సహాయము లేకుండ నరుడు అధిగమించలేడు. పౌలు అభివర్ణించినట్లుగా క్రీస్తు మాత్రమే ఆ శక్తిని జయించగలిగినాడు". అయ్యో నేనెంత దౌర్భాగ్యుడను? యిట్టి మరణమునకు లోనగు శరీరమునుండి నన్నెవడు విడిపించును? మన ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. కాగా మనస్సు విషయములో నేను దైవ నియమమునకును శరీర విషయములో పాప నియమమునకును దాసుడైయున్నాను. మానవునిలో నుండు ఈ శక్తి లేఖనములో వ్రాయబడిన అపవాది, సాతానుయైయున్నది.

## శరీరాను సారమైన మనస్సు

## The fleshly mind

ఈ స్వాభావికమైన మానవ నైజములన్నియు సంగ్రహించబడి అపొస్తలుడైన పౌలుచేత "శరీరాను సారమైన మనస్సు" గా బయలుపర్చబడినవి. అతడీలాగు వ్రాయుచున్నాడు.

"శరీరాను సారమైన మనస్సు మరణము; ఆత్మనుసారమైన మనస్సు జీవమును సమాధానమునైయున్నది. ఏలయనగా శరీరాను సారమైన మనస్సు దేవునికి విరోధమై యున్నది, అది దేవుని ధర్మశాస్త్రమునకు లోబడదు: ఏ మాత్రమునులోబడనేరదు" రోమా 8:67 యిట్టి మనస్సు శరీర కార్యములవద్దకే

నడిపించును. వీటినే పౌలు "నీతిబాహ్యకార్యములు, అపరిశుద్ధత, పోకిరి చేష్టలు, విగ్రహారాధన, మంత్ర విద్య, శత్రుత్వము, జగడము, అసూయ, క్రోధము, స్వార్థపరత్వము, భిన్నాభిప్రాయములు, వేరుపరచు స్వభావము, పగ, త్రాగుబోతుతనము, త్రాగుట, మొదలగునని అని వర్ణించును, యిట్టివాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను" గలతీ 5:19,21; అని అనుచున్నాడు. దైవనియమములనుండి అదుపు తప్పిన ప్రపంచములో ఈ దుష్టకార్యములన్నియు ప్రవేశించినవి, గనుకనే సాంఘికముగా యావత్తు ప్రపంచము శరీరానుసారమైన క్రియలతో నిండినది. "లోకంలో నున్నదంతయు అనగా శరీరాశయు, నేత్రాశయు, జీవపు డంబమును తండ్రివలన పుట్టినవి కావు; అవి లోకసంబంధమైనవే" 1యోహాను 2:16 యిట్టి జనంగామేదైనను దేవునికి ఆయన సేవకులకు శత్రువగును;"నాలోని వశించు పాపము" అని పౌలు ఈ శరీరకార్యములను గూర్చి చెప్పినాడు. మానవుడు తనకుతానే విరోధి, సాతాను మరియు అపవాదియై యున్నాడు. తనలో పుట్టిన స్వంత కోరికలనుబట్టి అతడు శోధింపబడును. శరీరకార్యములు లేని ప్రపంచములో నిలువడు. అతడు పాపముచే ఆకర్షింపబడుటకు మరే యితర పదార్థములు అవసరము లేదు.

## పాపమును గూర్చి మానవుని యొక్క బాధ్యత

## Man's responsibility for sin

పాపమును గూర్చి, దాని పర్యవసానమును గూర్చి బైబిలు యందంతటా పూర్తి బాధ్యత మానవునిపై నుంచుట భావ్యముకాదు;
అంతమాత్రమున అతని బాధ్యత లేదనికూడా చెప్పలేము. తన క్రియలకు తానుమాత్రమే దేవునికి లెక్క అప్పగించవలసియున్నది. ఇశ్రాయేలీయుల చరిత్రలో యిది బాగుగా వక్కాణించబడినది. ఇచ్చట ప్రజలకు కొన్ని ప్రత్యేక సదుపాయములు కల్పించబడి దేవుని యెదుట దానికి సంబంధించిన బాధ్యతలు

కూడా వారికి అప్పగించబడినవి. క్రమేణా ఆ బాధ్యతలలో అభివృద్ధి చెందుట యందు విఫలులైరి. తప్పించుకొనలేని శిక్షను గూర్చి వారు అనేక పర్యాయములు గద్దించబడి, హెచ్చరించబడిరి. వారి విఫలత్వమునకు కేవలము వారు మాత్రమే బాధ్యులైనారు. వారినాశనమునకు ఏదుష్టశక్తి వారికి సహాయపడినట్లు ఆధారము లెచటనూ లేవు. "సాతాను" అను ఏకవచన ప్రయోగము పాత నిబంధనలో కనుపించదు గాని మొత్తము పదిహేను సార్లు ఈ పదము ఉపయోగింపబడినది, వాటిలో పన్నెండువసారులు యెాబు గ్రంథములోనే ఉటంకించబడినది. యావత్తు మానవాళినశించుటకైన కారణమే, ఇశ్రాయేలు నశింపునకు కూడా కారణమైనదని యిర్మీయా భక్తుడు వ్రాయుచున్నాడు "అయితే వారు వినకపోయిరి, చెవియొగ్గకుండిరి ముందుకుసాగక, వెనుకదీయుచు, తమ ఆలోచనలను బట్టి తమ దుష్ట హృదయ కాఠిన్యము ననుసరించి నడుచుచువచ్చిరి" యిర్మీయా 7:24.

## ఏదెనులో సర్పము

## The Serpent in Eden

మన మొదటి తల్లిదండ్రుల పతనమునకు దోహదపడిన సర్పము ఏదెనులో అపవాదిచేత సృజించబడినదని అనేక మారులు యోచించెదము. ఇట్టి అభిప్రాయమునకు తగిన ఆధారము లేదు. ఆది కాండములో ఈ విషయము స్పష్టముగా వ్రాయబడినది; ఇది దేవుడు చేసిన భూచరములలోని ఒక అడవి జంతువు మాత్రమే. అయితే యితర జంతువులకు భిన్నముగా దీనికి మాట్లాడగల శక్తి యున్నట్లు మంచి యుక్తిగలదైనట్లు వ్రాయబడినది ఆది. కా 3:1 అయితే ఇది యితర భూచరములకు భిన్నమైనట్టిది కాదు. దీనికిగల తంత్రశక్తి బయటినుండి పొందినట్లు ఎచ్చటను వ్రాయబడలేదు; ఇతర దురాత్మయేదియు దీనిని సృజించినట్లు కూడా ఆధారములు లేవు క్రీస్తు అనుచరులకు బోధించుచు పౌలు ఈ సంఘటనను యీ విధముగా ప్రారంభించినాడు "సర్పము తనకు

యుక్తి చేత హవ్వను మోసపరచినట్లు మీ మనస్సులును చెరుపబడి క్రీస్తు యెడలనున్న సరళత నుండియు పవిత్రత నుండియు ఎట్లయినను తొలగిపోవునేమో అని భయపడుచున్నాను" 2కొరింథీ 11:3.

సర్పమునకీయబడిన వాక్ శక్తికి యిపుడు ఏ విధమైన సమస్యలేదు. యితర ప్రాణులన్నియు మానవుల ననుసరించగలవు. ఒక ప్రత్యేకకారణము, ఉద్దేశము నిమిత్తము బిలాము గాడిదెకు వాక్శక్తి అనుగ్రహించబడినది సంఖ్యా 22:28. అదియుగాక సర్పమునకీయబడిన శిక్ష కేవలము దాని జాతి లక్షణములకు సంబంధించినది మాత్రమే. దేవుడు సర్పమును, "నీవు దీని చేసినందున పశువులన్నిటిలోను, భూజంతువులన్నిటిలోను నీవు శపించబడిన దానవై నీకడుపుతో ప్రాకుచు నీవు బ్రతుకుదినములన్నియు మన్ను తిందువు" ఆది.కా. 3:14 అని శపించినాడు. ఇతర జీవులకు ఈ సర్పమునకు ఒకే భేదమున్నది. ఇది యుక్తి గలిగి దాని ఆలోచనలను ఆ స్త్రీకి అర్థమగు భాషలో మాట్లాడ గలిగినది. ఈ విధముగా దేవుడు ఆ స్త్రీని శోధించుటకేల అంగీకరించెనని ప్రశ్నించెదవేమో, దీనికి ఒకే ఒక జవాబున్నది - మానవుడు పరీక్షించబడవలసియున్నది. అతడు మంచి గుణములను పెంపొందించుకొనవలసి యున్నది. చెడును విడచి, మేలైన దానిని ఎంచుకొను నిమిత్తము అనుభవము ద్వారా అతడు నేర్చుకొనవలసి యున్నది. ఇందునుబట్టి తన స్వంతకోరికలను మన్నించుకొనక, అతడు దేవుని మహిమపరచవలసియున్నది. అప్పటి స్థితిలో దేవునికి విధేయుడగు అవకాశము అతనికి లభించలేదు. అవిధేయత మూలముగా అతడు లాభము పొందగలడను సలహా అతనికి నైతిక విలువలేని బాధ్యతారహితముగా నున్న ఒక జీవిద్వారా అతనికి లభించినది. ఈ పరీక్షమూలముగా మానవుడు తన నడవడికను పెంపొందించు కొనినాడు, మానవుడు ఒక యంత్రము గాని మరమనిషిగాని కాదు, అతడు తనను సృజించిన వాని మార్గములో పయనించవలసియున్నది. ఆదాము హవ్వలు తమ యిష్టపూర్వకముగా దేవుని నంగీకరించుట దేవుని చిత్తమైయున్నది. ఈ

కార్యములో వారు విఫలమైనారు. మరియు ఈ విఫలత్వ ఫలితముగా మానవ హృదయములో తిరుగుబాటు అను"శరీరాను సారమైన మనస్సు" అతనిలో చోటు చేసుకొనినది స్వభావ సిద్ధముగా సర్పముద్వారా వచ్చిన"శోధన" ఈ శరీరానుసారమైన మనస్సుద్వారా వచ్చినది. ఇది హృదయము నుండి వచ్చుటయేగాక, ఈ మనస్సు యొక్క భావప్రకటితమగు ప్రభావమును బట్టి కూడా శోధన లభించినది.

పాపమును ప్రవేశ పెట్టుటలో సాతాను పాత్రనుబట్టి బైబిలులో యిది పాపమునకు గురుతుగా నిలచినది, అయినను సర్పము యొక్క అబద్ధము మూలముగానే పాపము జయించినది. ఇందునుబట్టి సాతాను, అపవాది ఒకే విధముగా బైబిలులో ఉపయోగింపబడినది. సాతాను వ్యక్తిత్వమును గూర్చి లేఖనములను చూచుటకు ముందుగా కీడుయొక్క ఉత్పత్తి స్థానమును గూర్చిన బైబిలు బోధలను గూర్చి చదువవలసియున్నది.

## కీడుయొక్క జన్మస్థానము
## The Origin of Evil

మానవాతీతశక్తియగు కీడును గూర్చి విశ్వసించువారందరు రోగము, ఘోరవిపత్తు మరణము, ప్రమాదము, మొదలగు ఈలోకపు సాధారణ కీడులను గూర్చియోచించెదరు; ఇవి అపవాది, అతని సహచరుల మూలముగా సంభవించునని యోచించెదరు. ఇది బైబిలు బోధనలకు శుద్ధ వ్యతిరేకమైనది. మానవుడు ఈ లోకమున పాపమును ప్రవేశపెట్టినాడు; ఆ పాపఫలితమే ఈకీడు. మానవుని దురాశ, అధికారవాంఛల ఫలితమైన యుద్ధములు, యితర అనర్థములు మరియు దేవుని రహస్య శిక్షకు ఫలితము, మరియు పాపమునకు విరుగుడు గాను ఈ కీడు సంభవించుచున్నది. ఇవన్నియు పాపఫలితములే. రోగము, మరణము అనునవి సృష్టికాలమందు దేవుడిచ్చిన శిక్షలైయున్నవి. ఇది ఆదికాండములో స్పష్టముగా వ్రాయబడి తదుపరి లేఖనములలో ఋజువు

ఏర్పరచబడినది. ఉదహారణకు దేవుడు యెషయా ద్వారా చెప్పినది చూచెదము "తూర్పు దిక్కునుండి పడమటి దిక్కువరకు నేనుతప్ప ఏదేవుడును లేడని జనులు తెలిసికొనునట్లు నీవు నన్ను ఎరుగకుండి నప్పటికిని నిన్ను సిద్ధపరచితిని యెహోవాను నేనే నేను తప్ప మరియొకడునులేడు; నేను వెలుగును సృజించువాడను, అంధకారమును కలుగజేయువాడను, సమాధానకర్తను కీడును కలుగుజేయువాడను నేనే, యెహోవా అను నేనే వీటన్నింటిని కలుగజేయువాడను" యెషయా 45:6,7; ఇశ్రాయేలీయులకు దేవుడీలాగు చెప్పుచున్నాడు. "భూలోకమా, వినుము; ఈ జనులు నామాటలు వినకున్నారు, నా ధర్మశాస్త్రమును విసర్జించుచున్నారు గనుక తమ ఆలోచనలకు ఫలితమైన కీడు నేను వారిమీదికి రప్పించుచున్నాను" యిర్మీయా 6:19. మరియు "పట్టణమందు బాకానాదము వినబడగా జనులకు భయము పుట్టకుండునా? యెహోవా చేయనిది పట్టణములో ఉపద్రవము కలుగునా?" ఆమోసు 3:6 అని చెప్పుచున్నాడు. కీడును చేయగల సమర్థుడు దేవుని విరోధియైన మరియొక గొప్ప శక్తిలేదని, మేలుకీడులకు దేవుడే కర్తయని మరియొకసారి స్పష్టమైనది.

## అపవాదులు (దయ్యములు)

## Devils

క్రీస్తు, ఆయన శిష్యులచేత దయ్యములు వెళ్ళగొట్టబడినట్టు క్రొత్త నిబంధనలో లేఖనాధారములున్నవి. గనుక దుష్టాత్మల ప్రపంచమున్నట్లు కొందరు వాదించెదరు. దీనికి గ్రీకులు యిచ్చిన నామమును ఈ జీవులు కేవలము ఊహాజనితములని, అది ఆత్మశరీరములతో గాలిలో తిరుగాడునవని, ఇది దేవునికి నరులకు మధ్యను తిరుగుచుండును. మంచి చెడ్డల రెండు సందర్భములలోను దేవుని చిత్తానుసారము పనిచేయునని అర్థమగుచున్నవి. ఇవిమానవ ఊహాజనితములైన కట్టుకథలు మరియు దేవుని సంకల్పములో వీటికి ఏ మాత్రమును తావులేకు దేవుని తరువాత దేవదూతలు మాత్రమే ఆత్మరూపములై

యున్నారు; దేవదూతలు మరియొక ఆత్మరూపియై పునరుత్థానుడైన కుమారుడగు యేసు దేవుని సంకల్పములో ఏ స్థానమైనను కలిగియున్నారు. సమస్తకీడులు మానవుని పాపఫలితమే యని మరియొకసారి చెప్పవలసి యున్నది. మరియు ఈ కీడు దేవునియాధీనమందున్నది. దేవునికి విరోధమైన ఆత్మ ప్రపంచమున్నట్టు లేఖనాధారములు లేవు అయితే క్రీస్తు వీటిని గూర్చి అనేక మారులు ఏల చెప్పినాడని ప్రశ్నించవచ్చునుగాని అవి నిజముగానున్నవని నీవు విశ్వసించినపుడు - ఆయన వాటిని గూర్చి అంతకన్న ఏమి చేయగలడని జవాబు చెప్పెదము - వారు చూచిన వాటిని గూర్చిన గుర్తులను గూర్చి ఆయన కాలములో వర్ణించుటకు ఈ భాషమాత్రమే వారెరుగుదురు. అచట మరేయితర భాషనుపయోగించినను నిరుపయోగమే యగును. చంద్రుని ప్రభావమును బట్టి పిచ్చి ఎక్కువగునని (అమావాస్యకు) పూర్వాచారమును కొందరు విశ్వసించెదరు. దయ్యంపట్టినవారు కూడా పిచ్చివారితో సమానులు నేటి కాలములో దయ్యము పట్టినవారిని పిచ్చివారుగా పిలచియుందుము. దయ్యములను గూర్చి పాత నిబంధనలో అతి తక్కువ సార్లు వ్రాయబడినది. పాత నిబంధనలో దయ్యములని, దేవత్యములేని దయ్యములలో, స్పష్టమైన ఉదహారణ ఇవ్వబడినవి మరియు వాటిని గుర్తించి పూజించుట పూర్తిగా ఖండించబడినది . ఉదాహారణగా లెవీ 17:7.

## యోబుయొక్క అపవాది

## Job's Adversary

సాతాను పనిచేయుచున్నదనుటకు యోబు గ్రంథమందలి మొదటి అధ్యాయమును సాధారణముగా చాలాసార్లు ఉదహారణగా చూపించెదము. అయితే నిజముగా ఇందలి మాటలు సాతానును గుర్చి ఏమియు తెలుపుట లేదు. అది అపవాదియేగాని అది యెవరో మనమెరుగము. ఇది మానవాతీతమైనదనిగాని, ప్రత్యేకశక్తులున్నవనిగాని విశ్వసించుటకు తగిన కారకాలు

కనుపించవు. ఇందుకుమారుగా యోబును శోధింపగలుగు శక్తిదానికే లేదని ఋజువగుచున్నది. అట్టి యోబును మొత్తుమని అపవాది దేవుని నడిగినది. "....నీవు యిప్పుడు నీ చేయి చూపి అతనికి కలిగిన సమస్తమును మొత్తిన యెడల......" యోబు 1:11 తన కష్టములన్నిటికి సాతాను గాని, అపవాదిగాని కారకుడుకాదని, దేవుడేవాటికి కారకుడని యోబు గుర్తించినాడు."దేవుని హస్తము నన్ను మొత్తియున్నది, నామీద జాలిపడుడి, నా స్నేహితులారా, నామీద జాలిపడుడి" యోబు 19:21. ఈ గ్రంథమందంతట "దేవుడు యోబును ఏల అంతగా మొత్తెను?" అను ప్రశ్న మాత్రమే ఉత్పన్నమగును. మొదటి రెండు అధ్యాయముల తరువాత సాతానును గూర్చి మరెక్కడనూ వ్రాయబడలేదు, మరియు ఈ పుస్తకము".....అతని సహోదరులందరును...... యెహోవా అతని మీదికి రప్పించిన సమస్త బాధనుగూర్చి....... అతనికొరకు దుఃఖించుచు" యోబు 42:11 అను వాక్యములతో ముగిసినది. యోబు పరీక్షింపబడవలయునని ముఖ్యసలహా యిచ్చిన పిదప అపవాది మరల ఎచ్చటనూ కనుపించదు. ఈ సలహా దుష్టసాంగత్యము ద్వారా కలిగియుండవచ్చును. అపవాది ఎవరైనప్పటికిని అతడు చాల శక్తి హీనుడని, సాతానుకు, యితనికి మధ్యయుగమువారనుకొనినట్లు ఏవిధమైన సంబంధము లేదని స్పష్టమైనది.

## తేజోనక్షత్రము (లూసీఫరు)

**Lucifer**

పరిశుద్ధ గ్రంథమందతటిలో ఈ పేరు ఒకే ఒక్కసారి కనుపించును, గాని యిది చాల దుష్టకార్యములను చేసినట్లు చూచెదము. లూసీఫరునుగూర్చి చెప్పబడినవన్నియు సాతానును బలపర్చుచున్నట్లు మొదట కనుపించును:" తేజో నక్షత్రమా, వేగుచుక్కా, నీవెట్లు ఆకాశము నుండి పడితివి?...... నేను ఆకాశమునకెక్కుదును, దేవుని నక్షత్రములకుపైగా నా సింహాసనమును హెచ్చింతును... మేఘ మండలము మీద కెక్కుదును మహోన్నతునితో నన్ను సమానునిగా

చేసికొందును అని నీవు మనస్సులో అనుకొంటివిగదా, నీవు పాతాళమునకు నరకములో ఒకమూలకు త్రోయబడితివే" యెషయా 14:12-15 అయినను లూసీఫరును సాతానుతో పోల్చబడిన లేఖనము లెచటను వ్రాయబడలేదు. ఇందుకు భిన్నముగా ప్రవక్త ఎవరిని గూర్చి మాట్లాడెనని తలంచినపుడు 4వ వచనములో స్పష్టముగా జవాబీయబడినవి. "నీవు బబులోను రాజునుగూర్చి అపహాస్యపు గీతము ఎత్తి యీలాగున పాడుదువు....."ఇది బబులోనును గూర్చి వ్రాయబడిన కవిత్వమని మిగిలిన వచనములు ఋజువుచేయుచున్నవి ఉదాహరణ గా"అతడు జనములను ఆగ్రహముతో పరిపాలించినట్లు, జనములను లోపరచినట్లు, భూమిని కంపింపజేసి రాజ్యములను వణికించినవాడు యితడేనని, మరియు చివరిగా బలహీన రాజ్యమై అధైర్యములతో మరణించినాడని చివరికి సమాధి చేయబడక పారవేయబడినాడని" వ్రాయబడినది. కాబట్టి ఇప్పుడు, అప్పుడు కూడా ఈ మానవాతీత శక్తియైన చిన్న ఋజువుకూడ లేదు.

## అభిషేకముపొందిన కెరూబు

## The annointed Cherub

పాత నిబంధనలోని మరియొక ప్రవచన గ్రంథమునుండి యిదిగ్రహించబడినది. ఈ మాటలు యెహెజ్కేలు గ్రంథమందు 28వ అధ్యాయములో కనుపించును"దేవుని తోటయగు ఏదెనులో నీ వుంటివి... అభిషేకము నొందిన కెరూబువై యొక ఆశ్రయముగా నీ వుంటివి.... దేవునికి ప్రతిష్టించబడిన పర్వతము మీద నీవుంటివి... నీవు నియమింపబడిన దినము మొదలుకొని పాపము నీయందు కనబడువరకు ప్రవర్తన విషయములో నీవు యథార్థవంతుడవు గానుంటివి.... గనుక దేవుని పర్వతముమీద నీవుండకుండ నేను నిన్ను అపవిత్ర పరచితిని" ఇవన్నియు తేజో నక్షత్రమును గూర్చియే (13,14,15, 16 వచ.) అపవాది లేక సాతానుకు సరిపడు వాక్యములేవియు ఈ అధ్యాయములలో లేవు. యిందుకు భిన్నముగా"ఇది" తూరు రాజును

గూర్చి అంగలార్పు వచనమని ( 12వవ ) స్పష్టముగా వ్రాయబడినది. ఇక దీనిపై ఎట్టి వ్యాఖ్యానము అవసరము లేదు.

## పడిపోయిన దేవదూతలు

## The Fallen Angels

ఈ పడిపోయిన దేవదూతలనుగూర్చి క్రొత్తనిబంధనలో రెండుచోట్ల మాత్రమే వ్రాయబడినదిగాని దేవునిపై తిరుగబడి పరలోకము నుండి భూలోకమునకు త్రోయబడి మానవాళిని బహుకాలమునుండి పీడించు దేవదూతయే అపవాది అని అర్థము వచ్చు లేఖనములేవియులేవు. అయితే "దేవదూతలు పాపము చేసినపుడు దేవుడు వారిని విడిచిపెట్టక పాతాళమందలి కటిక చీకటిగల బిలములలోనికి త్రోసి తీర్పుకు కావలిలో ఉంచబడుటకు వారిని అప్పగించెను... భక్తులను శోధనలో నుండి తప్పించుటకును, శిక్షలో ఉంచబడినవారిని తీర్పు దినము వరకు కావలిలో ఉంచుటకును ప్రభువు సమర్థుడు" 2 పేతురు 2:4,9 అని వ్రాయబడినది. "తమ ప్రధానత్వమును నిలుపుకొనక తమ నివాస స్థలములను విడిచిన దేవదూతలను మహాదినమున జరుగు తీర్పువరకు కటిక చీకటిలో నిత్య పాశములతో ఆయన బంధించి భద్రముచేసెను" (యూదా 6)

ఈ క్రింది విషయములను గమనించెదము.

1. దేవదూతలు పరలోకమందున్నట్లు ఈ వచనములు తెలుపుటలేదు.

2. వారు భూలోకమునకుగాక పాతాళమందలి కటిక చీకటిగల బిలములోనికి వారు త్రోయబడిరి.

3. వారు తిరుగాడుచు జనులను శోధించుటకు వారికి స్వాతంత్ర్యము లేదు. నిత్య పాశములతో బంధించబడరి.

కాబట్టి అపవాది పడిపోయిన (త్రోయబడిన) దేవుని దూతయని అంగీకరించుటకు ఈ వచనములే విధముగాను ఉపయోగ పడవని

మరియొకసారి బుజువైనది.

అపవాది యనియు సాతాననియు పేరుగల ఆది సర్పము.

**The old serpent, called the Devil and Satan**

ఈ మాటలు ప్రకటన 12:9 నుండి గ్రహించబడినవి. ఈ క్రింద వ్రాయబడిన వాక్యాధారమును బట్టి అపవాదిని గూర్చి సామాన్యముగా ఊహించుకొనిన వన్నియు ఈవాక్యమునుబట్టి మాత్రమేనని అర్థమగును: "అంతట పరలోకమందు యుద్ధము జరిగెను, మిఖాయేలును అతని దూతలును ఆ ఘటసర్పముతో యుద్ధము చేయవలెనని యుండగా, ఆ ఘట సర్పము దాని దూతలును యుద్ధము చేసిరిగాని గెలువలేక పోయిరి గనుక పరలోకమందు వారికిక స్థలము లేకపోయెను. కాగా సర్వలోకమును మోసపుచ్చుచు అపవాది యనియు సాతాననియు పేరుగల ఆది సర్పమైన ఆ మహాఘటసర్పము పడద్రోయబడెను. అది భూమిమీద పడద్రోయబడెను; దానదూతలు దానతోకూడా పడద్రోయబడిరి"

దీనిని ఒక చరిత్ర యని ఆలోచించినప్పటికిని అపవాది, సాతాను అను వాటి పుట్టుపూర్వోత్తరాలు తెలిసికొనుటకు ఈ వచనములు అధారమైనవిగాను ఈ వాక్యములు చరిత్ర కథలవలె చదువరాదని ప్రకటన గ్రంథమే తెలుపుచున్నది.

తనకు ప్రత్యక్ష పరచబడిన వన్నియు తనకాలమందు జరుగవలసి యున్నవని, త్వరలో సంభవింపనై యున్నవని యోహానుకు తెలియపరచబడి నట్లు ప్రకటన 1:1 లో వ్రాయబడినది. ఇది మొదటి ప్రాముఖ్యత.

"యేసు క్రీస్తు తన దాసులకు కనుపరచుటకు దేవుడాయనకు అనుగ్రహించిన ప్రత్యక్షత. ఈ సంగతులు త్వరలో సంభవింపనై యున్నవి, ఆయన తన దూతద్వారా వర్తమానము పంపి తనదాసుడైన యోహానుకు సూచించెను".

నాల్గవ అధ్యాయంవము మొదటి వచనములో యోహానుకు

ఆహ్వానముందించబడినది. "ఇక్కడికి ఎక్కిరమ్ము, ఇకమీదట జరుగవలసిన వాటిని నీకు కనుపరచెదననెను. మొదటి శతాబ్దమునుండి క్రీస్తు రెండవ రాకడవరకు, నిత్యత్వమువెనుక దేవుని రాజ్యస్థాపనవరకు జరుగవలసినవి, జరుగబోవునట్టివి యోహాను చూచి, దేవుని సేవకులకు తెలియజేయుటకై ఈ ప్రత్యక్షత యేసు క్రీస్తు మూలముగా యోహానుకు లభించినది. అంతకుముందు జరుగు వెయ్యేండ్లపాలనతో ఈ ప్రత్యక్షతకు ఎట్టి సంబంధములేదు.

రెండవదిగా ఈ గ్రంథమంతయు అలంకారపదజాలముతో పొందు పరచబడినది. ఈ అలంకారవచములు 12వ అధ్యాయములో కనుపించును. అపవాది, సాతాను అనునది - "యెర్రని మహాఘటసర్పముగాను, దానికి ఏడు తలలును, పది కొమ్ములును, ఏడు కిరీటములును, దాని తలపై నున్నట్లు వర్ణించబడినది. దాని తోక ఆకాశనక్షత్రములలో మూడవ భాగము నీడ్చి వాటిని భూమిమీద పడవేసెను" అని అలంకారరూపములో వర్ణించబడినది. (3,4 వచ). నిజమైన జంతువును గూర్చిన వర్ణనాయిది? కాదు. ఇది అంతయు అలంకారభాష. ప్రకటన గ్రంథము తరువాత భాగములో ఈ భాషకు అనగా గురుతులకు భావము చెప్పబడినది."ఇందులో జ్ఞానముగల మనస్సు కనబడును. ఆ యేడు తలలు ఆ స్త్రీ కూర్చున్న యేడు కొండలు. మరియు ఏడుగురు రాజులు కలరు... నీవు చూచిన ఆ పదికొమ్ములు పదిమంది రాజులు, వారిచివరకు రాజ్యమును పొందలేదు...." ప్రకటన 27:9 - 12 ఇది నిజముగా వర్ణనయేగాని జంతువుకాదని అర్థమగుచున్నది. ఇది రాజకీయపద్ధతిలో వర్ణన అనికూడా తెలియుచున్నది. క్రైస్తవులకు అపవాది (విరోధి) యగు రోమా శక్తిని వివరించుటకై ప్రకటన గ్రంథమందు అనేక క్రూరమృగములు వర్ణించబడినవి. "ఇదిగో మీరు శోధింపబడునట్లు అపవాది మీలోకొందరినిచెరలో వేయించబోవుచున్నాడు...."ప్రకటన 2:19. క్రైస్తవులను రోమా అధికారమే చెరలో వేయించినది. పేతురుకూడా ఇదేశక్తినిగూర్చి వ్రాసినాడనుటకే సందేహమునులేదు. "నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగా ఉండుడి; మీ

విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునాయని వెదకుచు తిరుగుచున్నాడు 1పేతురు 5:8.

ఇట్టి రాజకీయశక్తులు అపవాది, సాతాను, ఆదిసర్పము అని ఏల వర్ణింపబడినవి; ఏలయనగా వీరు శరీరానుసారమైన మనస్సుకు సంబంధించినవారు గానుక; వారు దేవుని సేవకులను వ్యతిరేకించునపుడు, వారు ఆదికాలపు సర్పమువలె నటించెదరు. ఇశ్రాయేలీయులకు సువార్తనందించుటకై వెళ్ళి నపుడు అనేకులు క్రీస్తును వ్యతిరేకించినట్లు అనేక ఉదహారణలున్నవి. శాస్త్రులను పరిసయ్యులను ఆయన "సర్పములారా సర్పసంతానమా నరకశిక్షను మీరేలాగు తప్పించుకొందురు?" మత్తయి 23:33 అని గద్దించి, మరియొక సందర్భములో "మీరు మీ తండ్రియగు అపవాది సంబంధులు, మీ తండ్రి దురాశలు నెరవేర్పగోరుచున్నారు. ఆదినుండి వాడు నరహంతకుడైయుండి సత్యమందు నిలిచినవాడు కాడు; వానియందు సత్యమేలేదు;...... వాడు అబద్ధికుడును, అబద్ధమునకు జనకుడునైయున్నాడు" యోహాను 8:44. అని నిందించినాడు. ఈపై రెండు సందర్భములలోను ఎవని అబద్ధము వలన పాపము విత్తబడి మానవ మరణమునకు కారణమైనదో, అట్టి ఏదెనువనమందలి సర్పమును యేసు స్పష్టముగా సూచించుచున్నాడు. దేవుని వ్యతిరేకించు వారందరు సర్పసంతానమని, మరియు ఆదికాండములో వివరించబడినట్లు స్త్రీ సంతానమైన క్రీస్తుచేత ఈ సర్పసంతానము నశింపజేయబడవలసి యున్నదని ఆదికాండములో వివరించబడినది. సర్పముచేత మోసగించబడిన మానవునిచేత పాపము ప్రధమముగా ప్రవేశ పెట్టబడినట్టియు, దేవుడు మొట్టమొదటిగా వ్యతిరేకించబడినట్టియు ఏదెను సంఘటనలన్నియు యథార్థసంఘటనలను వివరించుచు అలంకార రూపములో వర్ణింపబడినవి. అది సర్పము, అపవాది, సాతాను అనుమాటిని కనుకొనుటకు మానవాళి ఆవలి భగమునుగుర్చి యోచించ నవసరములేదు. మానవాళిలో కూడా అనగా నేడు ఈ శక్తి మనలో, మనచుట్టు, మనవ్యక్తుల మధ్య మన సంఘములో, జాతిలో, కులములో, అధికారములో

అవహించి సాతానును మించినవారమగుచున్నాము. ఇంతటికి వాటి శక్తియంతయు క్రీస్తుచేత నాశనం కావలసియున్నది.

## వ్యక్తిత్వము ఏలవర్ణించబడినది?

## Why Personification?

ఆదిసర్పము, అపవాది, సాతాను అను ఈ శక్తి అనేకమారులు ఒక వ్యక్తిగా ఏల వివరించబడినది? ఇట్టి భాషాభాగ ప్రయోగములు బైబిలులో సర్వసాధారణమే. ఇట్టివర్ణన స్వాభావికభాషలో సర్వసాధారణమైనది. మరియు ఇట్టి అలంకార రూపమును ఉపయోగించుట వలన అసలు విషయమును బగుగా అర్థమగునట్లు చేయగలము. ఇట్లు ఆకృతి, ఆకారముగా వర్ణించబడిన అనేక ఉదహారణలు బైబిలులో అనేకములున్నవి. గొప్ప విరోధిగా వర్ణించబడిన పాపము ఒక యజమానిగా వ్యక్తీకరింపబడినది. యోహాను 8:34; రోమా 6:16, 18. మరియు ఒక రాజుగా వర్ణించబడినది రోమా 5:21 దేవుని శక్తియగు ఆత్మ ఒక మానవునిగా వర్ణించబడినది యోహాను 16:13. జ్ఞానము ఒక స్త్రీగా పోల్చబడినది సామెతలు 3:13-18; 9:1-6. ఇశ్రాయేలు జనాంగము దేవునికి విధేయులైనపుడు ఒక కన్యకగాను యిర్మియా 31:4 అవిధేయులైనపుడు వేశ్యగాను పోల్చబడినారు. క్రీస్తుసంఘము కూడా ఇదేవిధముగా వర్ణించబడినది కొరింథీ 11:2; ప్రకటన 19:7; ప్రకటన 17:5. ఈ విధంగా వ్యాకరణ భాషలో అలంకారరూపములను వాడుటవలన మనము చెప్పదలచుకున్న దానికన్న అధిక వివరముగా బోధించగలము. అపవాది సాతాను అనుమాటలుకూడా యిట్టివే. ఈ అలంకారపు మాటలను మనము వ్యర్థముగానుపయోగించినపుడు అది తప్పిదమై పాపము ప్రవేశించును. మరియు మనకు మనము ఆత్మపరిశీలన చేసికొనుటమాని, వేరొక శక్తివంతమైన ఆత్మను గూర్చి కనిపెట్టినపుడు కూడా మనలో అపవాది ప్రవేశించును.

ముగింపు

## Conclusion

ఈ సంధర్భములో పౌలు సరియైన నిర్ణయమును, ముగింపును యిచ్చినాడు."నాయందు అనగా నా శరీరమందు మంచిది ఏదియు నివశింపదని నేనెరుగుదును " రోమా 7:18. రోమా పత్రిక మొదటి పది అధ్యాయములందును అపవాదిలేక సాతానును గూర్చి ఎక్కడనూ వ్రాయబడలేదు. అయినను ఈ అధ్యాయములు, పాపము, దాని పట్టుదల మానవాళిపై దాని ప్రభావము, దానిని నశింపచేయుటకైన క్రీస్తు పరిచర్య: ఈ గొప్ప విజయము యొక్క ఫలితములను గూర్చి క్షుణముగా వివరించినవి. అపోస్తలుడగు పౌలు "నాలో నివశించు పాపము - ఈ పాపము విషయములో మరణార్థమైన ఫలము దేవునికి విరోధమైన శరీరస్వభావము" అను వాటినిగూర్చి అధికముగా బోధించినాడు రోమా 7:5; 20:8,7. నిజమైన శత్రువు మనలోనే వున్నది. పాపము అను ఈ అపవాది మనలను మ్రింగకుండునట్లు దానినడ్డగించ వలసియున్నది. క్షణికములగు మన ఆలోచనలు, ఉద్దేశములతో మనము పోరాడుచున్నాము. మనకు మనముగా పోరాడినపుడు మనము జయమును పొందలేము. మనము విజయము పొందుటకు తన కుమారుని ద్వారాను ఆయన ప్రకటించిన సువార్త యందు విశ్వాసముంచుట ద్వారాను, ఆయన నామములో బాప్తీస్మము పొందుట ద్వారాను ఆ ఒక మార్గము నేర్పరచియున్నాడు. ఎంత తెలివిగలవారమైనప్పటికిని పాపము మనలో ఉన్నదని ఒప్పుకొని, ఆయన మార్గమునంగీకరించినపుడు మన ప్రభువైన యేసు క్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగునుగాక అని చెప్పుదుము 1 కొరింథీ 15:57.